UTF

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

A.P.UNITED TEACHERS' FEDERATION

Ph No: **27677242**; Fax No: **27650366;email: aputf2000@yahoo.com**

ప్రచురణార్థం **తేది: 29.01.2013**

# తెలుగు, ఇంగ్లీషు తప్పనిసరి చేయడాన్ని యుటియఫ్ స్వాగతిస్తోంది

ప్రభుత్వ, ప్రభుత్వ సహాయంతో నడిచే పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో **1**వ తరగతి నుండి **10**వ తరగతి వరయికూ తెలుగు, ఇంగ్లీషు భాషలను తప్పనిసరి చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) స్వాగతిస్తోంది. అయితే ఇది చట్టాలకు సవరణ చేస్తేనే సరిపోదని దీని అమలుకు తగు చర్యలు చేపట్టాలని యుటియఫ్ ప్రభుత్వాన్ని కోరుతుంది. తెలుగు మాధ్యమంలో బోధిస్తున్న ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీషు, తెలుగు భాషలను బోధించడానికి సబ్జెక్టు టీచర్లను నియమించాలి. ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీషు భాషను బోధించడానికి అవసరమైన పోస్టులు మంజూరు చేసి ఉపాధ్యాయులను నియమించాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.నారాయణ, ఐ.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇంగ్లీషు మీడియం తరగతులు బోధనకు ప్రత్యేకమైన ఉపాధ్యాయులను నియమించాలి. అదే విధంగా ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో తెలుగు భాషను బోధించే దానికి భాషా పండితుల నియామకం జరగాలి. ఈ నిర్ణయం అమలుకు పర్యవేక్షణ యంత్రాంగాన్ని నియమించాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాము.

(ఎన్. నారాయణ) (ఐ. వెంకటేశ్వరరావు)
అధ్యక్షులు ప్రధానకార్యదర్శి